వార్త నిర్భయం లో రిపోర్టర్లు కావలెను
సమాజం పట్ల అవగాహన, ప్రజా సమస్యలను ఎత్తిచూపగలిగే చైతన్యం ఉన్నవారికి ఇదే ఆహ్వానం..
తెలంగాణ& ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేసేందుకు విలేకరులు కావలెను
సంచలనాల కథనాలతో సరికొత్త జర్నలిజం విలువలతో మీడియారంగంలో కొత్త శకం..
వార్తను వార్త లాగారాసే దమ్మున్న జర్నలిజంతో. చైర్మన్ ,ఎడిటర్ కాడేపాగు అశోక్ నేతృత్వంలో
సంప్రదించవల్సిన పోన్ నెం: 9949490828

తెలుగు దినపత్రిక
# వార్త నిర్భయం
సామాన్యుని చేతిలో సామాజిక అస్త్రం!
www.vaarhtanirbhayam.com
ఎడిటర్ కాడేపాగు అశోక్
ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ



తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 96 చీఫ్ ఎడిటర్: కాడేపాగు అశోక్ పేజీలు : 04, వెల రూ. 4రూ/ మంగళవారం- 03 - మార్చి - 2026
Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram,


## సౌదీలోని అతిపెద్ద రిఫైనరీపై డ్రోన్ దాడి..

### చమురు ఉత్పత్తిపై ఎఫెక్ట్

- అరామ్‌కో రిఫైనరీపై దాడి: సౌదీ అరేబియాలోని అతిపెద్ద చమురు శుద్ధి కేంద్రాలలో ఒకటైన 'రాస్ తనురా'లోని అరామ్‌కో రిఫైనరీపై ఇరాన్ షాహెద్-136 డ్రోన్‌తో దాడి చేసింది.
- మంటలు మరియు మూసివేత: ఈ దాడి కారణంగా రిఫైనరీలో భారీగా మంటలు చెలరేగాయి. దీంతో ఆ కేంద్రాన్ని తాత్కాలికంగా మూసివేశారు. ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చినట్లు సమాచారం.
- చమురు ధరల పెరుగుదల: ఇప్పటికే యుద్ధ ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధర 10 శాతం పెరిగి, బ్యారెల్ 80 డాలర్లకు పైగా చేరుకుంది. తాజా దాడితో ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది. మిగతా..2లో



## కువైట్‌లోని అమెరికా ఎంబసీపై ఇరాన్ డ్రోన్ దాడి..!




- ఇరాన్ దాడులు: తమ సుప్రీం లీడర్ ఖమేనీ హత్యకు ప్రతీకారంగా ఇరాన్ భారీ దాడులకు దిగింది.
- అమెరికా ఎంబసీపై దాడి: కువైట్‌లోని అమెరికా ఎంబసీపై ఇరాన్ డ్రోన్ దాడి చేసినట్లు సమాచారం. అక్కడ భారీగా పొగలు అలుముకోవడంతో అంబులెన్స్‌లు, అగ్నిమాపక యంత్రాలు రంగంలోకి దిగాయి.
- పలు నగరాల్లో పేలుళ్లు: దుబాయ్, దోహా, అబుదాబి, మనామా (బహ్రెయిన్) నగరాల్లో సోమవారం ఉదయం పేలుళ్ల శబ్దాలు వినిపించాయి.
- సైప్రస్‌లో ఉద్రిక్తత: సైప్రస్‌లోని బ్రిటన్ నౌకాదళ స్థావరంపై కూడా డ్రోన్ దాడి జరిగింది, అయితే దీనివల్ల స్వల్ప నష్టమే వాటిల్లిందని అక్కడి ప్రభుత్వం తెలిపింది.
- ఇరాక్ స్పందన: ఇరాక్‌లోని ఎయిర్‌పోర్టు సమీపంలోకి వచ్చిన రెండు డ్రోన్లను ఆ దేశ రక్షణ వ్యవస్థలు కూల్చివేశాయి.

## కళాశాల బస్సును ఢీ కొట్టిన బైక్.. ముగ్గురు యువకుల మృతి




ఏలూరు: ఏలూరులోని డీపాల్ కళాశాల వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ ద్విచక్ర వాహనం వేగంగా వచ్చి.. కళాశాల బస్సును ఢీ కొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మిగతా..2లో

## సమర్థ పాలన కోసం అన్ని శాఖల్లో



**అమరావతి, మార్చి 02 (సదా మీకోసం) :** అన్ని ప్రభుత్వ శాఖల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగించుకోవడం ద్వారా పాలనలో సమర్థత పెంచుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ఆర్టీజీఎస్, ప్రజల సానుకూల స్పందనపై సోమవారం నిర్వహించిన సమీక్షలో డ్రోన్, సీసీ టీవీ కెమెరాలు, శాటిలైట్ సమాచారాన్ని సమీకృతం చేసే మెకానిజం తీసుకురావాలని ఆదేశించారు. ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, వరుసగా జరుగుతున్న ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. బాణసంచా తయారీ కేంద్రాల్లో పేలుళ్లు నివారించేందుకు తమిళనాడులోని శివకాశీలో రక్షణ చర్యలపై అధ్యయనం చేయాలని తెలిపారు.

పేజి 2లో ▶

- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం
- ఆర్టీజీఎస్, ప్రజల స్పందనపై ముఖ్యమంత్రి సమీక్ష
- డ్రోన్, సీసీ టీవీ, శాటిలైట్ డేటా సమీకృతం
- పనితీరు మెరుగుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- ప్రమాదాల నివారణకు ముందస్తు జాగ్రత్తలు అవసరం
- శివకాశీలో రక్షణ చర్యలపై అధ్యయనం చేయాలి
- బస్టేషన్లలో తాగునీటి సౌకర్యంపై ప్రత్యేక శ్రద్ధ

పెన్షన్ల పంపిణీలో లోటుపాట్లు ఉండకూడదు
వాట్సప్ మనమిత్ర సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



## మా అబ్బాయి వివాహానికి రండి



హైదరాబాద్‌లో ఈ నెల 5న జరిగే తమ కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహానికి రావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దంపతులను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దంపతులు ఆహ్వానించారు. ఆదివారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. మిగతా..2లో

## గల్ఫ్‌లో చిక్కుకున్న వారిని క్షేమంగా తీసుకొచ్చేందుకు చర్యలు: ఏపీ మంత్రి శ్రీనివాస్




అమరావతి: ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న తెలుగువారిని క్షేమంగా రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టామని ఏపీ ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. పేజి 2లో ▶

## హైడ్రా పేరిట పేదల ఇళ్లు కూల్చేస్తున్నారు: బండి సంజయ్



కామారెడ్డి: హిందూ ధర్మ పరిరక్షణ కోసం అందరం కలిసి పోరాడాల్సిన సమయం వచ్చిందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఇటీవల బాన్సువాడలో జరిగిన ఘటన దురదృష్టకరమని చెప్పారు. కామారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను ప్రభుత్వం కూల్చేస్తోందని బండి సంజయ్ ఆరోపించారు. పెద్దలతో బేరసారాలు కుదుర్చుకుని వారి జోలికి వెళ్లడం లేదన్నారు. మూసీ ఒడ్డున గాంధీ విగ్రహం పేరిట, ఖమ్మంలోని భూదాన్ భూముల్లో పేదల ఇళ్ల కూల్చివేతలు చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బఫర్ జోన్‌లో ఎన్ని ఇళ్లున్నాయి? ఎన్ని కూల్చారు? అనే దానిపై చర్చకు సిద్ధమా? అని బండి సంజయ్ ప్రశ్నించారు.

## అనంతగిరి హిల్స్‌లో కాంగ్రెస్ పీఏసీ సమావేశం.. పాల్గొన్న రాహుల్‌గాంధీ



వికారాబాద్: వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్‌లో కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశం ప్రారంభమైంది. ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేసీ వేణుగోపాల్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, తెలంగాణ, ఏపీ పీసీసీ చీఫ్‌లు మహేశ్‌కుమార్ గౌడ్, షర్మిలతో పాటు ముఖ్యనేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు.

పేజి 2లో ▶

## ఏపీ ఈఏపీసెట్ దరఖాస్తులకు గడువు పొడిగింపు




అమరావతి: ఇంజినీరింగ్, వ్యవసాయ, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఏపీఈఏపీసెట్ దరఖాస్తుల సమర్పణకు గడువు తేదీని పొడిగిస్తున్నట్లు కన్వీనర్ ఎన్.మోహన్‌రావు వెల్లడించారు. ఆలస్య రుసుము లేకుండా ఆన్‌లైన్‌లో మార్చి 17 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. అపరాధ రుసుము రూ.వెయ్యితో మార్చి 21, రూ.2వేలతో మార్చి 25, రూ.4వేలతో మార్చి 30, రూ.10వేలతో ఏప్రిల్ 3 వరకు అవకాశం కల్పించారు. పేజి 2లో ▶

## సీఎం ఎక్స్ అఫీషియో ప్రత్యేక సీఎస్‌గా విజయానంద్ బాధ్యతల స్వీకరణ

- కొత్త బాధ్యతలు: ఫిబ్రవరి 28న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా రిటైర్ అయిన విజయానంద్‌ను, ప్రభుత్వం సీఎం ఎక్స్ అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించింది.
- బాధ్యతల స్వీకరణ: అమరావతి సచివాలయంలోని మొదటి అంతస్తులో ఆయన ఈరోజు (మార్చి 2) బాధ్యతలు చేపట్టారు.



## ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అదృశ్యం



రొళ్ల: ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అదృశ్యమైన ఘటన శ్రీసత్యసాయి జిల్లాలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రొళ్ల మండలం హెచ్.టి హళ్లి వద్రహట్టి గ్రామానికి చెందిన వీరేశ్ తాపీ మేస్త్రిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. తల్లి సుబ్బమ్మ, భార్య లక్ష్మి, ఇద్దరు పిల్లలు రోహిణి, రచనతో కలిసి నివాసముంటున్నాడు. మద్యానికి బానిసైన వీరేశ్.. భార్యతో తరచూ గొడవ పడుతుండేవాడు. ఈ క్రమంలో ఫిబ్రవరి 27న ఇంట్లో మరోసారి గొడవ జరిగింది. పేజి 2లో ▶

# ఇథనాల్ 20 : ప్రజల జీవితాలతో చెలగాటమాడే పథకం

నెల్లూరు జిల్లా కొడవలూరు మండలంలోని రాచర్లపాడు ఇఫ్కో కిసాన్ సెజ్‌లో రెండు ఇథనాల్ పరిశ్రమలు స్థాపించేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ పరిశ్రమ వస్తే సదరు స్థానిక ప్రజలకు క్యాన్సర్, శ్వాసకోశ చర్మవ్యాధులు, చిన్నపిల్లలకు, గర్భిణులకు ప్రమాదకరమైన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని భయపడుతున్నారు. కిసాన్ సెజ్‌లో ఇథనాల్ పరిశ్రమ స్థాపనకు అనుమతులు లేవని, ఈ పరిశ్రమ వలన నీరు కలుషితం అవుతుందని, పర్యావరణం పూర్తిగా దెబ్బ తింటుందని ఈ ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వీటికి తోడు ఆహార భద్రతకు ముప్పు వాటిల్లుతుంది. నీటి వినియోగం పెరుగుతుంది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 30వ తేదీన పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు. 'మాకు పరిశ్రమలు కావాలి కానీ...కాలుష్యం వెదజల్లే పరిశ్రమలు మాత్రం వద్దు' అంటూ నినాదాలు చేశారు. ప్రజలకు మద్దతుగా నిలబడటానికి వచ్చిన వామపక్ష పార్టీల నాయకులను పోలీసులు నిర్బంధించారు. ఈ పరిశ్రమను వ్యతిరేకిస్తూ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కిసాన్ సెజ్‌లో నిర్మించే రాంషీ బయో ప్రైవేట్ లిమిటెడ్ 370 కిలోలీటర్లు, గాయత్రీ రివ్యూస్ అండ్ అలైడ్ ఇండిస్టీస్ ప్రైవేట్ లిమిటెడ్ 200 కిలోలీటర్ల ఇథనాల్ ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. కిసాన్ సెజ్ పేరిట దాదాపు 27 ఏళ్ల క్రితం 2,776 ఎకరాల భూమిని సేకరించారు. ఎరువుల ఫ్యాక్టరీ, వ్యవసాయ పరిశ్రమల పేరుతో రైతుల నుంచి సేకరించి ఆ భూమిలో ఇంతకాలం ఏ పరిశ్రమ పెట్టకుండా చివరికి ప్రాణాలతో చెలగాటమాడే పరిశ్రమలు పెట్టడం పట్ల ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఈ పరిశ్రమ వలన తమ జీవనానికి, గ్రామాలకు, భూములకు తీవ్ర నష్టం జరుగుతుందని, కాలుష్య కారక పరిశ్రమలు పెట్టవద్దని ప్రజలు గట్టిగా కోరుతున్నారు. ఈ ప్రాజెక్టు వర్గీకరణలోనే ప్రమాదకరమైన అంశాలు ఉన్నా, 'క్యాటగిరి ఏ' బదులు తక్కువ ప్రమాదాలున్న 'క్యాటగిరి బీ'గా చూపటంలోనే పాలకుల కార్పొరేట్ అనుకూల వైఖరి బట్టబయలవుతుంది. అసలు కిసాన్ సెజ్‌లో ప్రమాదకరమైన రసాయనాలను వెదజల్లే పరిశ్రమలకు అనుమతులు లేకపోయినప్పటికీ అనుమతులు ఇవ్వడం పూర్తిగా నిబంధనల ఉల్లంఘన కిందకు వస్తుంది. చట్టబద్ధంగా చెల్లని టరమ్స్ ఆఫ్ రిఫరెన్స్ ఆధారంగా తయారైన లోపభూయిష్టమైన పర్యావరణ ప్రభావ నివేదికలతో (ఇఐఏ) ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించటం ప్రజల హక్కులను హరించటం కిందకు వస్తుంది. వాయు కాలుష్యంపై సరైన అంచనాలు లేవు. ప్రధానంగా నీటిపై ఆధారపడే రెండు పెద్ద పరిశ్రమలను ఒకే ప్రాంతాల్లో నిర్మించటం ద్వారా ఏర్పడే నీటి కొరత గురించి పేర్కొనలేదు. ప్రమాదాల ప్రభావాన్ని, ఏరియా విస్తృతిని తగ్గించి చూపించారు. ఈ పరిశ్రమల వలన స్థానికులకు ఎన్ని ఉద్యోగాలు వస్తాయనే స్పష్టత కూడా లేదు. మొత్తం ప్రక్రియలో ప్రజల భద్రత, నీటి వనరుల, పర్యావరణ పరిరక్షణ కంటే కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాలే ముఖ్యంగా కనిపిస్తున్నాయి. ఈ ప్రాంతంలో పరిశ్రమలు పెట్టి అభివృద్ధి చేస్తున్నామనే పేరుతో ప్రజలను మరింత సమస్యల ఊబిలోకి నెట్టటమే అవుతుంది. కృష్ణా జిల్లా బాపులపాడు మండలం ఆరుగొలను గ్రామంలో శ్రీహనుమాన్ బయో ఫ్యూయల్స్ సంస్థ పేరుతో నిర్మిస్తున్న ఇథనాల్ పరిశ్రమకు ఇచ్చిన అనుమతులను రద్దు చేయమని 2024 జులై 12న ఎ.పి కాలుష్య నియంత్రణ మండలికి ఈ ప్రాంత రైతులు తమ అభ్యంతరాలను తెలియజేసినా చెవిటివాడి ముందు శంఖం ఊదినట్లుగానే ఉంది. దీని గురించి గ్రామస్తులకు ఎటువంటి సమాచారం లేకుండా, ప్రజాభిప్రాయ సేకరణ జరపకుండా ఈ ప్లాంట్ నిర్మాణం చేపట్టటం పట్ల ఈ ప్రాంత రైతులు తీవ్ర ఆందోళనతో ఉన్నారు. ముఖ్యంగా ఈ ప్లాంట్ వలన సాగునీటికి తీవ్రమైన కొరత ఏర్పడుతుందని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ప్రయోజనం లేకుండా ఉంది. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 2021లో 'ఇథనాల్ 20' అనే కొత్త పథకాన్ని తీసుకువచ్చింది. ఈ విధానం ప్రకారం ఏప్రిల్ 1వ తేదీ నుంచి దేశంలో వాడుతున్న పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలపాలి. ఈ నిర్ణయం రైతుల పాలిట శాపంగా పరిణమించింది. ఈ నిర్ణయాన్ని అదునుగా తీసుకొని బడా కార్పొరేట్ శక్తులు ఇథనాల్ పరిశ్రమలు పెట్టటానికి దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రయత్నాలు ప్రారంభించాయి. ముందు కెసిఆర్ పాలనలో ఉన్న తెలంగాణలో 30 ప్రాంతాలలో అనుమతులు సంపాదించారు. 2024 అక్టోబర్‌లో నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో ఆ ప్రాంత రైతులు, ప్రజాస్వామ్యవాదులతో ఏర్పాటైన పోరాట కమిటీ నాయకత్వాన రోజుల తరబడి నిరవధిక నిరాహార దీక్షలు చేశారు. అంతేకాక, జాతీయ రహదారిని దిగ్బంధనం చేయడంతో చివరికి జిల్లా కలెక్టర్ వచ్చి ఫ్యాక్టరీ నిర్మాణ పనులను ఆపివేస్తున్నట్లు ప్రకటించాల్సి వచ్చింది. రాజస్థాన్‌లో కూడా ఇదే తరహా ఉద్యమాలు సాగాయి. అలానే నారాయణపేట జిల్లా చిత్తనూరు గ్రామంలో నిర్మించ తలపెట్టిన ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా సాగిన పోరాటం రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఈ ఫ్యాక్టరీని రద్దు చేస్తామని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఈనాటికీ రద్దు చేయకుండా నాటకాలు ఆడుతున్నది. మన రాష్ట్రంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఇథనాల్ పరిశ్రమలు పెట్టటానికి కార్పొరేట్ శక్తులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రశాంతంగా ఉన్న నెల్లూరు జిల్లా రాచర్లపాడు ప్రాంతం రైతుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారు. ఇక్కడ పెడుతున్న రెండు ప్లాంట్లకు అనుమతులు ఇవ్వవద్దని రైతాంగం చేస్తున్న ఆందోళనలను చంద్రబాబు ప్రభుత్వం పెడచెవిన పెడుతున్నది. పెరుగుతున్న ఇంధన వనరుల కొరతను దృష్టిలో పెట్టుకొని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఒకవైపు... సోలార్ విద్యుత్తును సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నది. ఇంధన పొదుపులో భాగంగా ఎప్పటి నుంచో ఎలక్ట్రిక్ రైళ్లను నడుపుతూ, ఇప్పుడు అన్ని స్థాయిలలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నది. మరోవైపు పెట్రోలులో కలిపే ఇథనాల్ కోసం 'ఇథనాల్ 20' పేరుతో ప్లాంట్లకు పర్మిట్లు ఇవ్వటమంటే ఏమిటి? బడా కార్పొరేట్ శక్తులకు వరాలు ఇచ్చి రైతుల జీవితాలతో చెలగాటం ఆడటమే కదా! మొత్తంగా ఈ పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ విధ్వంసంతోపాటు నీటి కొరత, ఆహార ధాన్యాల కొరతను సృష్టించడమే అవుతుంది! ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర పాలకులు కళ్ళు తెరిచి ప్రజల జీవితాలతో చెలగాటమాడే ఈ పరిశ్రమలకు స్వస్తి పలికేంత వరకు తెలంగాణ, రాజస్థాన్ రాష్ట్రాలలో సాగిన పోరాటాల స్ఫూర్తితో రైతాంగం సంఘటితంగా ముందడుగు వేయాలి.

# ఏపీ ఈఏపీసెట్ దరఖాస్తులకు గడువు పొడిగింపు

మొదటిపేజీ తరువాయి
దరఖాస్తుల తప్పుల సవరణకు ఏప్రిల్ 4-6 వరకు అవకాశం కల్పించారు.
పరీక్షల నిర్వహణ తేదీల్లో ఎలాంటి మార్పులు ఉండబోవు. ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలు మే 12 నుంచి 15 వరకు, 18న నిర్వహిస్తారు. వ్యవసాయ, ఫార్మసీ పరీక్షలు మే 19, 20 తేదీల్లో ఉంటాయి. ప్రాథమిక 'కీ' మే 23న విడుదల చేసి, 25 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారు. ఫలితాలు జూన్ 1న ప్రకటిస్తారు.

# సీఎం ఎక్స్ అఫీషియో ప్రత్యేక సీఎస్‌గా విజయానంద్ బాధ్యతల స్వీకరణ

మొదటిపేజీ తరువాయి
అమరావతి: సీఎం ఎక్స్ అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కె.విజయానంద్ బాధ్యతలు స్వీకరించారు. ఫిబ్రవరి 28న సీఎస్‌గా ఆయన పదవీ విరమణ చేయగా ప్రభుత్వం ఆయన్ను ముఖ్యమంత్రి ఎక్స్‌అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించింది. ఈ నేపథ్యంలో సచివాలయంలోని మొదటి అంతస్తులో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. శ్రీదుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం, తితిదే వేదపండితుల ప్రత్యేక పూజల అనంతరం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు ఉన్నతాధికారులు, సచివాలయ వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అదృశ్యం

మొదటిపేజీ తరువాయి
అదేరోజు రాత్రి ఇంటి నుంచి సుబ్బమ్మ, లక్ష్మి, రోహిణి, రచన బయటకు వెళ్లిపోయారు. అప్పటి నుంచి బంధువులు వెతుకుతున్నా వారి ఆచూకీ లభించలేదు. దీంతో మార్చి 1న పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై గౌతమి తెలిపారు. వీరేశ్ పరారీలో ఉన్నట్లు చెప్పారు.

# ఎగువ అహోబిలంలో ఘనంగా రథోత్సవం

ద



ఆళ్లగడ్డ గ్రామీణం: నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన ఎగువ అహోబిలంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం రథోత్సవం నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేతంగా జ్వాలా నరసింహస్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి రథంపై కొలువు తీర్చారు. అర్చకులు రథం వద్ద సంప్రదాయబద్ధంగా పూజలు చేసి శుభ ముహూర్తంలో రథాన్ని ముందుకు కదిలించారు. ఆలయ తిరువీధులో స్వామి రథంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. భక్తుల గోవింద నామ స్మరణలతో తిరువీధుల్లో మారుమోగింది. దిగువ అహోబిలంలో ప్రహ్లాద వరద స్వామి కళింగ నర్తనోత్సవ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పీఠాధిపతి రంగనాథ యతేంద్ర మహాదేశికన్ స్వామివారిని ప్రత్యేకంగా ఆరాధించారు.

# సౌదీ, బహ్రెయిన్ దేశాధినేతలకు ప్రధాని మోదీ ఫోన్



దిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ గల్ఫ్ దేశాధినేతలకు ప్రధాని మోదీ ఫోన్ చేశారు. బహ్రెయిన్ రాజు హమద్ బిన్ ఇసా అల్ ఖలీఫా, సౌదీ అరేబియా మహ్మద్ సల్మాన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా రెండు దేశాలపై దాడులను ఖండించారు. ఇరు దేశాల్లో భారతీయుల క్షేమ సమాచారం గురించి ఆరా తీశారు. ఇజ్రాయెల్, అమెరికా జరిపిన సంయుక్త దాడిలో ఇరాన్ చీఫ్ ఆయతుల్లా ఖమేనీ మరణించిన సంగతి తెలిసిందే. దీంతో గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ ప్రతిదాడులకు పాల్పడుతోంది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. కువైట్‌లోని అమెరికా ఎంబసీపై ఇరాన్ డ్రోన్ దాడికి పాల్పడింది. ఇరాన్ డ్రోన్ దాడులతో బహ్రెయిన్ రాజధాని మనామాతో పాటు దుబాయ్, దోహా, అబుదాబిలోని పలు ప్రాంతాల్లో పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. ఇరాక్‌లోని ఎయిర్‌పోర్టు సమీపంలో రెండు డ్రోన్లను ఆ దేశ గగనతల రక్షణ వ్యవస్థలు కూల్చేశాయి.

# అనంతగిరి హిల్స్‌లో కాంగ్రెస్ పీఏసీ సమావేశం.. పాల్గొన్న రాహుల్‌గాంధీ

మొదటిపేజీ తరువాయి
క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రణాళికబద్ధంగా తీసుకోవాల్సిన చర్యలు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై నేతలతో రాహుల్ చర్చించారు. గత 9 రోజులుగా ఏపీ, తెలంగాణ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుల శిక్షణ శిబిరం అక్కడ కొనసాగుతోంది. నేడు జరిగే ముగింపు సమావేశంలో రాహుల్ పాల్గొని డీసీసీ అధ్యక్షులు, నేతలకు దిశానిర్దేశం చేయనున్నారు.

# కువైట్‌లోని అమెరికా ఎంబసీపై ఇరాన్ డ్రోన్ దాడి..!

మొదటిపేజీ తరువాయి
ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడులతో పశ్చిమాసియా అల్లకల్లోలంగా మారింది. తమ సుప్రీం లీడర్ ఖమేనీ హత్యకు ప్రతీకారంగా ఇరాన్ దాడులు చేపట్టింది. దీంతో పరిస్థితులు మరింత దిగజారాయి. కువైట్‌లోని అమెరికా ఎంబసీపై ఇరాన్ డ్రోన్ దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ ప్రాంతంలో పొగ దట్టంగా అలముకుంది. అంబులెన్స్‌లు, అగ్నిమాపక యంత్రాలు అక్కడికి చేరుకున్నట్లు పలు అంతర్జాతీయ కథనాలు వెల్లడించాయి.

**దుబాయ్, దోహాల్లో పేలుళ్లు..**

మరోవైపు, ఇరాన్ డ్రోన్ దాడులతో బహ్రెయిన్ రాజధాని మనామాతో పాటు దుబాయ్, దోహా, అబుదాబిలోని పలు ప్రాంతాల్లో సోమవారం ఉదయం పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. ఇరాక్‌లోని ఎయిర్‌పోర్టు సమీపంలో రెండు డ్రోన్లను ఆ దేశ గగనతల రక్షణ వ్యవస్థలు కూల్చేశాయి. సైప్రస్‌లోని బ్రిటన్ నౌకాదళ స్థావరంపై డ్రోన్ దాడి జరిగింది. ఈ దాడిలో స్వల్ప నష్టమే జరిగిందని సైప్రస్ ప్రభుత్వం వెల్లడించింది. ఇక, ఇజ్రాయెల్‌లో సైరన్ల మోత మోగుతోంది. ఇరాన్ నుంచి వచ్చే క్షిపణులను తమ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ అడ్డుకుంటోందని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ వెల్లడించాయి.

**అమెరికాతో చర్చల ప్రసక్తే లేదు: ఇరాన్**

ఈసందర్భంగా యుద్ధం ఆపేందుకు మధ్యవర్తులతో ఇరాన్ సంప్రదింపులు జరుపుతోందంటూ వస్తోన్న వార్తలను ఇరాన్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి అలీ లరిజానీ ఖండించారు. యుద్ధం విషయంలో అమెరికా (ఖూఖా)తో చర్చలు జరిపే ప్రసక్తే లేదని 'ఎక్స్' వేదికగా స్పష్టంచేశారు. "ఈ దాడులను మేం మొదలుపెట్టలేదు. ట్రంప్ తన తప్పుడు ఆకాంక్షలతో ఈ ప్రాంతాన్ని సంక్షోభంలోకి నెట్టేశారు. ఇజ్రాయెల్ అధికార కాంక్ష కోసం అమెరికా సైనికులను బలి చేస్తున్నారు" అని అలీ లరిజానీ ఆగ్రహం వ్యక్తంచేశారు.

# సౌదీలోని అతిపెద్ద రిఫైనరీపై

మొదటిపేజీ తరువాయి
ఇరాన్ ప్రతీకార దాడులతో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. తాజాగా సౌదీ అరేబియాలోని అతిపెద్ద చమురు శుద్ధి కేంద్రాల్లో ఒకటైన అరామ్‌కో రిఫైనరీపై డ్రోన్ దాడి జరిగినట్లు తెలుస్తోంది. రాస్ తనురాలోని ఈ రిఫైనరీపై ఇరాన్ షాహెద్-136 డ్రోన్‌తో దాడి చేసినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.దాడి కారణంగా చమురుశుద్ధి కేంద్రం వద్ద భారీగా మంటలు చెలరేగాయి. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఘటన నేపథ్యంలో రిఫైనరీని తాత్కాలికంగా మూసివేసినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. అయితే, ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయని సమాచారం. ఈ ఘటనలో ఇప్పటివరకు ఆస్తి, ప్రాణనష్టం వివరాలు తెలియరాలేదు.

ఇప్పటికే యుద్ధం కారణంగా చమురు ధరలు భగ్గుమన్నాయి. చమురు రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధి లో నౌకల రవాణాను ఇరాన్ అడ్డుకోవడంతో ధరలు 10 శాతం మేర పెరిగాయి. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ ముడి చమురు ధర 80 డాలర్లు దాటింది. ఇప్పుడు తాజా దాడులతో ఈ ధర మరింత పెరిగే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.మరోవైపు, పశ్చిమాసియా దేశాలపై ఇరాన్ ప్రతీకార దాడులు కొనసాగుతున్నాయి. ఈ దేశాల్లోని అమెరికా స్థావరాలే లక్ష్యంగా టెహ్రాన్ డ్రోన్ దాడులకు పాల్పడుతోంది. కువైట్‌లోని అమెరికా ఎంబసీపై డ్రోన్ దాడి జరగ్గా.. దుబాయ్, దోహా, అబుదాబి, జెరూసలెంలోనూ ఈ ఉదయం పేలుడు శబ్దాలు వినిపించాయి.

# సమర్థ పాలన కోసం అన్ని శాఖల్లో

మొదటిపేజీ తరువాయి
వేసవి దృష్ట్యా ఆర్టీసీ బస్టేషన్లలో ప్రయాణికులకు తాగునీటి ఇబ్బంది లేకుండా చూడాలని, ప్రయాణం సౌకర్యవంతంగా ఉండాలని పేర్కొన్నారు. పెన్షన్ల పంపిణీలో లోటుపాట్లు లేకుండా స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అదనపు సమాచారం కోసం తప్ప, ఒకే రకమైన వివరాల కోసం ప్రజలను, సిబ్బందిని సర్వేలతో ఇబ్బంది పెట్టవద్దని ఆదేశించారు. రాష్ట్రంలో వాట్సప్ మనమిత్ర సేవలను 953కి పెంచినట్లు అధికారులు వివరించగా, వీటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి తెలిపారు.

# గల్ఫ్‌లో చిక్కుకున్న వారిని క్షేమంగా తీసుకొచ్చేందుకు చర్యలు: ఏపీ మంత్రి శ్రీనివాస్

మొదటిపేజీ తరువాయి
ఆయా దేశాల్లో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల కారణంగా విమానాశ్రయాల్లో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న అంశంపై సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ (ఏపీ ఎన్ఆర్టీఎస్) కో ఆర్డినేటర్ల ద్వారా తాత్కాలిక వసతి ఏర్పాట్లు చేశామని మంత్రి తెలిపారు. స్థానికంగా ఉన్న ఇండియన్ ఎంబసీ సేవలను, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకోవాలని సూచించారు. గల్ఫ్ దేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు తమ వివరాలను ఏపీ ఎన్ఆర్టీఎస్ 24/7 హెల్‌లైన్ 0863-2340678, వాట్సాప్ o91 85000 27678 నంబర్లకు తెలియజేయవచ్చని, ఈమెయిల్: ష్త్రవశ్రీజూశ్రీఱఅవఝుజూఅఙీం.ఎశీఎ ద్వారా సంప్రదించి సహాయం పొందాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు.

# జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో దారుణం.

## శవాన్ని కుక్కలు పీకుతున్న వైనం

## అధికారుల నిర్లక్ష్యంశవం కుక్కలకు ఆహారంగా మారిందిలి

## జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఘటన



జడ్చర్ల మార్చి 02 వార్త నిర్భయం మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో జడ్చర్ల మండలం నాగసాల గ్రామానికి చెందిన భీమేష్ అనే వ్యక్తి నాగసాల గ్రామంలో చెరువు లో పడి మృతి చెందాడు, స్థానిక పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మార్చురి గదిలో ఉన్న మృతి కుక్క మృతదేహాన్ని కోరుకుని తింటున్న ఆహారం చేసుకోని తింటున్న సంఘటన జడ్చర్లలో చోటు చేసుకుంది.మార్చురి గది ఆసుపత్రి సిబ్బంది పట్టించుకోకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి.

# జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో భీమేష్ ఘటన కలచివేసింది రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి


## ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహన్ని భద్రత పరచలేని దుస్థితి నెలకొందని మాజీ మంత్రి ఆవేదన



జడ్చర్ల మార్చి 02 వార్త నిర్భయం మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల ప్రభుత్వాసుపత్రిలో జడ్చర్ల మండలం నాగసాలకు చెందిన భీమేష్ అనే వ్యక్తి నాగసాల చెరువు లో పడి మృతి చెందారు, స్థానిక పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం జడ్చర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు, పోస్ట్ మాస్టం రూమ్ లో భద్రపరచగా శవాన్ని కుక్క కొరుకుతూ ఆహారంగా తింటున్న సంఘటన జరిగిన నేపథ్యంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాజీ మంత్రి మాట్లాడుతూ ఘటన ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనమని అన్నారు, మృతదేహాలను గౌరవప్రదంగా బంధువులకు అప్పగించడం ప్రభుత్వ ఆసుపత్రిలో బాధ్యతగా తీసుకోవాలని పేర్కొన్నారు, ఈ ఘటనను కలచివేసింది అని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ కాంగ్రెస్ సర్కార్ గాలికి వదిలేసిందని ఎద్దేవా చేశారు.మౌళిక వసతుల కల్పనలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా, జిల్లా ఇన్ ఛార్జి మంత్రి గా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఉన్నప్పటికి ఇటువంటి ఘటన చోటు చేసుకోవడం దారుణమని అన్నారు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు.

# నాగర్ కర్నూల్ జిల్లాలో దారుణం హత్య

### బిజినపల్లి మండలం గౌరారం శివారులో ఆదివారం రాత్రి దారుణమైన హత్య చోటు చేసుకుంది



నాగర్ కర్నూల్ మార్చి 02 (వార్త నిర్భయం)

నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం గౌరారం శివారులో ఆదివారం రాత్రి దారుణం హత్య చోటు చేసుకుంది స్థానికుల తెలిపిన వివరాలు ప్రకారం కొల్లాపూర్ పట్టణానికి చెందిన జగన్ (32 ) అన్నే వ్యక్తి దారుణ హత్య కు గురి అయ్యాడు వివరాల్లోకి వెళితే లట్టుపల్లి గ్రామానికి చెందిన పరశురాములు జగన్ ఇద్దరు గౌరారం గ్రామానికి ఆదివారం సాయంత్రం చేరుకున్నారు మధ్యమత్తులో ఉన్న వారి ఇద్దరి మధ్య మాట మాటకు పెరిగి మధ్య మత్తుఉండడంతో గ్రామం బయటికి వెళ్లి ఈ హత్యకు దారి తీసినట్లు తెలుస్తుంది స్థానికులచే వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని నాగర్కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలించారు ఈ ఘటన దర్యాప్తు చేస్తున్నారు

# గ్రహణం అంటే ఆత్మ శుద్ధి సమయం భయం కాదు - ఉదయ్ మహారాజ్

బోధన్ మార్చి 2 వార్త నిర్భయం :రేపు (మార్చి 3) సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడనుందని చావిడి హనుమాన్ ఆలయ అర్చకులు ఉదయ్ మహారాజ్ తెలిపారు. మధ్యాహ్నం 3:19 నుండి రాత్రి 6:58 వరకు గ్రహణ కాలమని, చంద్రుడు గ్రహణ స్థితిలోనే ఉదయించడం అత్యంత అరుదైన ఘట్టమని ఆయన పేర్కొన్నారు. గ్రహణ సమయంలో భోజనం, నిద్ర వర్జించాలని.. జపం, ధ్యానం ద్వారా ఆత్మశుద్ధి చేసుకోవాలని భక్తులకు సూచించారు.

## 1వ వార్డు అభివృద్ధికి శ్రీకారం చుట్టిన కౌన్సిలర్ లక్ష్మీ రామ్మూర్తి



బోధన్ మార్చి 2 వార్త నిర్భయం :

బోధన్ పట్టణంలోని 1వ వార్డు ఆటోనగర్ ప్రాంతంలో కౌన్సిలర్ లక్ష్మీ రామ్మూర్తి ఆధ్వర్యంలో మొరంతో రోడ్ల లెవలింగ్ పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సహకారంతో ఆటోనగర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, త్వరలోనే డ్రైనేజీ, రోడ్ల సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామని స్పష్టం చేశారు.

# హోలీ సందర్భంగా మద్యం షాపులు బంద్ నిజాంబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ శ్రీ సాయి చైతన్య




నిజామాబాద్ మార్చి 2 వార్త నిర్భయం:హోలీ పండుగ, కామదహనం నేపథ్యంలో జిల్లాలో శాంతిభద్రతలను కాపాడేందుకు నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మద్యం దుకాణాలను మూసి వేయా లని సీపీ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీఎస్., ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ ఎక్సైజ్ చట్టం 1968 సెక్షన్ 20(1) ప్రకారం.. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లలోని వైన్ షాపులు, కల్లు దుకాణాలు, బార్‌లు మరియు క్లబ్బులను మార్చి 3వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి మార్చి 5వ తేదీ ఉదయం 6 గంటల వరకు మూసివేయాలని ఆయన ఆదేశించారు. పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పోలీస్ శాఖ స్పష్టం చేసింది.

# బోధన్ నియోజకవర్గంలో హోలీ పండుగను ఘనంగా జరుపుకున్న నియోజకవర్గ ప్రజలు



బోధన్ మార్చి 2 వార్త నిర్భయం: బోధన్ నియోజకవర్గంలోని సాలూర బోధన్ రూరల్ నవీపేట్ ఎడపల్లి మండలాలలో సార్గమ ఉన్న విలేజ్లలో నిన్న రాత్రి కామ దానం చేసి ఈరోజు ఉదయం నుంచి హోలీ పండుగను ఘనంగా జరుపుకున్న ప్రజలు.

## మంత్రి జూపల్లి కృష్ణారావు ఆ దిశ ను ప్రకారం సర్పంచ్ కాట్రావత్ పార్వతి భూమి పూజ



ఏదుల మార్చి 02( వార్త నిర్భయం ) ఏదుల మండల కేంద్రంలో ఈ రోజు గుండ్య వాల్య నాయక్ తండా లో మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాను ప్రకారం మరియు మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్ రావు సహాయ సహకారాలతో గుండ్య వాల్య నాయక్ తండా లో కిచెన్ షెడ్లు మరియు మహిళా సమైక్య భవనం కుసర్పంచి కాట్రావత్ పార్వతి వెంకటస్వామి(ఖర్లు నాయక్ ) భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తులసి రామ్, జగపతి, హనుమంతు, లోకారం ,పీర్య మరియు ఏ ఈ స్కూల్ టీచర్లు, అంగన్వాడీ టీచర్లు తాండ ప్రజలు పాల్గొన్నారు

# మాదిగలకు కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సీటు కేటాయించాలి

### లోక్ సభ సీట్లలో మాదిగలకు ఒక్క స్థానం ఇవ్వకుండా మోసం చేసిన కాంగ్రెస్

### రాజ్యసభలోనైన ఇవ్వకుంటే బొంద పెడతాం.

### ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ.

వనపర్తి ప్రతినిధి మార్చి 2 (వార్త నిర్భయం)

తెలంగాణ రాష్ట్రంలో ఖాళీ అయిన రెండు రాజ్యసభ సీట్లలో కాంగ్రెస్ పార్టీ ఒకటి కచ్చితంగా మాదిగలకు కేటాయించాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేస్తూ ప్రైవేట్ కళాశాల ప్రాంగణంలో ఎమ్మార్పీఎస్, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీ ఎస్, ఎం ఎస్ పి జాతీయ నాయకులు మంద నరసింహ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ, మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రానికి చెందిన రాజ్యసభ సభ్యులు అభిషేక్ సింఘ్వి మరియు సురేష్ కుమార్ రెడ్డిల పదవి కాలం ముగియడంతో రెండు రాజ్యసభ స్థానాలు ఖాళీలు ఏర్పడుతున్నాయని వాటి భర్తీకి ఫిబ్రవరి 26న నోటిఫికేషన్ విడుదల అయిందని ఈనెల 16న ఆ రెండిటికీ ఎన్నిక జరగనుందని అందులో ఒకటి తెలంగాణలో అత్యధిక జన సంఖ్య గల మాదిగలకు కచ్చితంగా కేటాయించాలని అన్నారు. తెలంగాణలో మూడు లోక్ సభ స్థానాలు ఎస్సీ రిజర్వుడు ఉంటే అందులో ఒక్కటి కూడా కాంగ్రెస్ పార్టీ మాదిగలకు కేటాయించకుండా తీవ్ర అన్యాయం చేసిందని ఈ రాజ్యసభ స్థానాలలోనైనా ఒకటికి మాదిగలకు కేటాయించి చిత్తశుద్ధి చాటుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల మాదిగలను మోసం చేసిన పార్టీలకు పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పడుతుందని హెచ్చరించారు.రేవంత్ రెడ్డి ఎన్నో సందర్భాలలో మాట్లాడుతూ మాదిగ జాతి నా ఎదుగుదలకు ఎంతో సహకరించారని వారి పట్ల నేను చిత్తశుద్ధితో ఉంటానని ప్రగల్భాలు పలుకుతూ లోక్ సభ స్థానాలలో మాత్రం ఒక్కటి కూడా కాంగ్రెస్ పార్టీ మాదిగ జాతికి కేటాయించకుండా పార్లమెంటులో మాదిగలకు ప్రాతినిధ్యం లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ నుండి లోక్ సభలో ముగ్గురు తన రెడ్డి కులస్తులు ఉన్నా కూడా ఖాళీ అయిన రాజ్యసభ సీట్లలో ఒకటి రెడ్డిలకు ఇవ్వడానికి సిద్ధపడుతున్నాడని ఆ స్వార్థపర ఆలోచన మానుకొని తను అన్యాయం చేసిన మాదిగ జాతికి రాజ్యసభలో సీటు కేటాయించి తన తప్పును సరిదిద్దుకోవాలని హితబు పలికారు.మునుపెన్నడు మాదిగ జాతికి పార్లమెంటులో అవకాశం లేని సందర్భం లేదని గత ప్రభుత్వాల హయాంలో ప్రతి సందర్భంలో పార్లమెంటులో మాదిగ ప్రాతినిధ్యం ఉన్నది




కానీ రేవంత్ రెడ్డి హయాంలోనే మాదిగలకు తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు.కనీసం ఈ రాజ్యసభలోనైనా సీటు ఇవ్వకుంటే రేపు ఏ మొహం పెట్టుకొని మాదిగల వద్దకు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వస్తుందో చూస్తామని మాదిగల ఆవేదనకు, ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో 40 సీట్లకు పైగా ఉన్న శాసనమండలిలో కూడా లేదని మాదిగలకు ఒక్క సీటు కూడా లేదని ఈ మధ్య కాంగ్రెస్ పార్టీ 5 ఎమ్మెల్సీ సీట్లను భర్తీ చేస్తే అందులో ఒకటి కూడా మాదిగలకు కేటాయించకుండా తీవ్ర అన్యాయం చేసిందని ఈ రాజ్యసభ సీట్లలో ఒకటి కేటాయించి నమో మాదిగలకు చేసిన మోహన్ సార్ తిప్పుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మొలకలపల్లి పరుషరాముడు మాదిగ ఎం ఎస్ ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు, వర్మ మాదిగ ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా బండారి విష్ణు మాదిగ, అజయ్ మాదిగ కొమ్ముగోపాల్మాదిగ, గడ్డ మిది రాజేష్ మాదిగ పాల్గొన్నారు.

# సూర్యాపేట ను రాష్ట్రం లోనే ఉత్తమ మున్సిపాలిటీ గా అభివృద్ధి చేస్తాము

### సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది

సూర్యాపేట బ్యూరో మార్చ్ 3 వార్త నిర్భయం

సూర్యాపేట మున్సిపాలిటీని రాష్ట్రంలో ఉత్తమ మున్సి పాలిటీగా అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం లో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది తో పాటు వివిధ గ్రామాలలో గెలిచిన ఆర్యవైశ్య సర్పంచులను ,వార్డ్ కౌన్సిలర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మోరి శెట్టి నివేదిత లక్షాధి మాట్లాడుతూ తాను పోటు చేసిన 46వ వార్డులో అత్యధిక మెజార్టీతో గెలిపించిన వార్డ్ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్నడూ లేని విధముగా సూర్యాపేట పట్టణంలో 48 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ 41 వేల ఓట్లు సాధించటం ఒక రికార్డు అన్నారు. ఇంత పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి మద్దతిచ్చిన పట్టణ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే ఐదేళ్ల కాలంలో సూర్యాపేట మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో సూర్యాపేట ను ఒక సుందరమైన పట్టణంగా తీర్చిదిద్దుతామని అన్నారు. పట్టణంలో పారిశుధ్య పనుల నిర్వహణను మరింత మెరుగ్గా చేస్తామని, ఎక్కడ సమస్యలు వున్నా పరిష్కరిస్తామని చెప్పారు. సూర్యాపేట మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిధులు ఇస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ



ఇచ్చారని అన్నారు.చైర్మెన్ అభ్యర్థిగా తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డికి, ఎఐ సిసి సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి ఇతర నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. తనకు సన్మానం చేసిన జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు రాజకీయాల్లో ముందుకు రావాలని అన్నారు. గ్రామాలలో ఆర్యవైశ్యుల జనాభా తగ్గిపోతుందని అందరూ పట్టణ ప్రాంతాలకు వలస పోతున్నారని అన్నారు. అయినప్పటికీ సూర్యాపేట జిల్లాలో ఆరు గ్రామపంచాయతీలలో సర్పంచులుగా ఆర్యవైశ్యులు గెలవడం హర్షనీయమని అన్నారు. సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ గా విజయం సాధించిన మోరిశెట్టి లక్షాదికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భముగా కోదాడ మున్సిపల్ కౌన్సిలర్ చలపాటి శివకుమార్ ,అర్వపల్లి సర్పంచ్ చిల్లంచర్ల



విద్యాసాగర్, వెంకిపల్లి సర్పంచ్ ఇమ్మడి జయ కుమార్, టేకుమట్ల సర్పంచ్ గట్టు జ్యోతి శ్రీనివాస్, సిరిపురం సర్పంచ్ వెంపటి రామారావు,పస్తాల సర్పంచ్ బుక్కా శ్రీనివాస్ లను సన్మానించారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ శ్రీనివాస్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, క్రమశిక్షణ సంఘం చైర్మన్ బండారు రాజా, వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పేరూరు అశోక్, అదనపు ప్రధాన కార్యదర్శి నూనె నాగన్న, మాజి అధ్యక్షులు మాశెట్టి అనంతరాములు, కర్నాటి కిషన్, సవరాల సత్యనారాయణ, బొమ్మిడి లక్ష్మి నారాయణ, గోపారపు రాజు, కొత్త మల్లికార్జున్, బచ్చు పురుషోత్తం, సోమ ప్రవీణ్ కుమార్ ,బజ్జూరి శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, మంచాల శ్రీనివాస్ గుప్త, యామా సంతోష్, శ్రీ రంగం రాము,పలువురు నాయకులు పాల్గొన్నారు.

# సూర్యాపేట ను రాష్ట్రం లోనే ఉత్తమ మున్సిపాలిటే గా అభివృద్ధి చేస్తాము

### సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది

సూర్యాపేట బ్యూరో మార్చి 2 వార్త నిర్భయం

సూర్యాపేట మున్సిపాలిటీని రాష్ట్రంలో ఉత్తమ మున్సి పాలిటీగా అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది తో పాటు వివిధ గ్రామాలలో గెలిచిన ఆర్యవైశ్య సర్పంచులను ,వార్డ్ కౌన్సిలర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి మాట్లాడుతూ తాను పోటు చేసిన 46వ వార్డులో అత్యధిక మెజార్టీతో గెలిపించిన వార్డ్ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్నడూ లేని విధముగా సూర్యాపేట పట్టణంలో 48 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ 41 వేల ఓట్లు సాధించటం ఒక రికార్డు అన్నారు. ఇంత పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి మద్దతిచ్చిన పట్టణ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే ఐదేళ్ల కాలంలో సూర్యాపేట మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహ కారంతో సూర్యాపేట ను ఒక సుందరమైన పట్టణంగా తీర్చిదిద్దుతామని అన్నారు. పట్టణంలో పారిశుధ్య పనుల నిర్వహణను మరింత మెరుగ్గా చేస్తామని, ఎక్కడ సమస్యలు వున్నా పరిష్కరిస్తామని చెప్పారు. సూర్యాపేట మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిధులు ఇస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ



ఇచ్చారని అన్నారు.చైర్మెన్ అభ్యర్థిగా తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డికి, ఎఐ సిసి సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి ఇతర నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. తనకు సన్మానం చేసిన జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు రాజకీయాల్లో ముందుకు రావాలని అన్నారు. గ్రామాలలో ఆర్యవైశ్యుల జనాభా తగ్గిపోతుందని అందరూ పట్టణ ప్రాంతాలకు వలస పోతున్నారని అన్నారు. అయినప్పటికీ సూర్యాపేట జిల్లాలో ఆరు గ్రామపంచాయతీలలో సర్పంచులుగా ఆర్యవైశ్యులు గెలవడం హర్షనీయమని అన్నారు. సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ గా విజయం సాధించిన మోరిశెట్టి లక్షాదికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భముగా కోదాడ మున్సిపల్ కౌన్సిలర్ చలపాటి శివకుమార్ ,అర్వపల్లి సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్, వెంకిపల్లి సర్పంచ్ ఇమ్మడి జయ కుమార్,




టేకుమట్ల సర్పంచ్ గట్టు జ్యోతి శ్రీనివాస్, సిరిపురం సర్పంచ్ వెంపటి రామారావు,పస్తాల సర్పంచ్ బుక్కా శ్రీనివాస్ లను సన్మానించారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ శ్రీనివాస్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, క్రమశిక్షణ సంఘం చైర్మన్ బండారు రాజా, వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పేరూరు అశోక్, అదనపు ప్రధాన కార్యదర్శి నూనె నాగన్న, మాజి అధ్యక్షులు మాశెట్టి అనంతరాములు, కర్నాటి కిషన్, సవరాల సత్యనారాయణ, బొమ్మిడి లక్ష్మి నారాయణ, గోపారపు రాజు, కొత్త మల్లికార్జున్, బచ్చు పురుషోత్తం, సోమ ప్రవీణ్ కుమార్ ,బజ్జూరి శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, మంచాల శ్రీనివాస్ గుప్త, యామా సంతోష్, శ్రీ రంగం రాము,పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి మాదిగలకు రాజ్యసభ స్థానం కేటాయించాలని డిమాండ్: యాతాకుల రాజన్న మాదిగ

### ఎంఎస్పి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడులి

### తెలంగాణ రాష్ట్రంలో మాదిగల జనాభా శాతం ఎక్కువ అందుకే రాజ్యసభ సీటు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరుతున్నాం

### ఏపూరి రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్


సూర్యాపేట బ్యూరో మార్చి 2 వార్త నిర్భయం

స్థానిక సూర్యపేట జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ నందు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులతో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యాతాకుల రాజన్న మాదిగ మీరా జిల్లా అధ్యక్షులు, మరియు ఏపూరి రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ...వీరా అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు 'కాంగ్రెస్ నుండి మాదిగలకు ఒక రాజ్యసభ స్థానాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు అందుకు రేవంత్ రెడ్డి పూర్తి బాధ్యత తీసుకోవాలని కోరారు గతంలో ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పు




ప్రకారం దేశంలోనే మొట్ట మొదలు అమలు చేస్తానని మాట ఇచ్చి నిలబెట్టుకున్నందుకు గౌరవ రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలు కు రాజ్యసభ స్థానాన్ని కేటాయించాలని అందుకు పూర్తి బాధ్యత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు బాధ్యతగా తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో సీనియర్ నాయకులు ఎర్ర వీరస్వామి మాదిగ,ములకలపల్లి రవి మాదిగ ,బచ్చలకూరి ప్రసాద్




మాదిగ,ములకలపల్లి మల్లేష్ మాదిగ, మారతంగు రామంజి మాదిగ ఆదిముల్లా మోహన్ మాదిగ, మండలాల అధ్యక్షులు మేడి కృష్ణ మాదిగ ,చెరుకుపల్లి కిరణ్ కుమార్ ఆకారం కొండలు మాదిగ , కొండపల్లి సూర్య ప్రకాష్ మాదిగొ ,ఒడేటి గోపి మాదిగ ఎడవెల్లి అరుణ్ కుమార్ మాదిగ, మొండి కత్తి మనోజ్ కుమార్ మాదిగ, పాల్గొన్నారు

వార్త నిర్భయం
మంగళవారం, మార్చి 03,2026

# ఉత్తమ యోగ గురువుగా గోల్డెన్ నంది అవార్డు అందుకున్న చాడ పాపిరెడ్డి



సూర్యాపేట బ్యూరో మార్చి 2 వార్త నిర్భయం

మేగా హెల్పింగ్ ఫౌండేషన్ మెగా ఈవెంట్స్ ఉగాది పురస్కరించుకొని హైదరాబాదులోనీ బిర్లా ప్లానుటోరియం లో అవార్డుల ప్రోగ్రాం నిర్వహించారు.అందులో సూర్యాపేట నుండి సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం గురువు చాడ పాపి రెడ్డి నీ ఉత్తమ యోగా గురువుగా ప్రకటించగా గోల్డెన్ నంది అవార్డు ను మేగా హెల్పింగ్ ఫౌండేషన్,మెగ ఈవెంట్స్ ఎండి ఆర్గనైజర్ శిరీష రెడ్డి మాజీ మంత్రి ప్రముఖ సిని నటుడు బాబు మోహన్, అంబికా కృష్ణ ,మాజీ మంత్రి వేణుగోపాల చారి చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా యోగ గురువు పాపి రెడ్డి నీ తెలంగాణ యోగ ప్రచార సమితి అధ్యక్షులు ప్రసాద్ తోపాటు పలువురు మిత్రులు అభినందించడం జరిగింది.

# కాలకృత్యాలకు వెళ్లిఅంచెరువులో మృతదేహం లభ్యం




ఎడపల్లి మార్చ్ 2 వార్త నిర్భయం :నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం అంబం(వై) గ్రామ శివారులో గల చెరువులో స్థానికులు మృతదేహాన్ని గుర్తించారు. పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకొని మృతుడు డప్పు మహేష్ (40)గా గుర్తించారు. మృతుడు ఆదివారం వేకువజామున కాలకృత్యాల కొరకు ఇంటినుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. మృతుని భార్య డప్పు నాగమణి తన భర్త కనబడడం లేదంటూ ఆదివారం ఎడపల్లి పోలీసులకు పిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ముత్యాల రమ తెలిపారు.

# విదేశాలలో చిక్కుకున్న వారి కోసం కాల్ సెంటర్ ఏర్పాటు సిపి శ్రీ సాయి చైతన్య



నిజామాబాద్ మార్చి 2 వార్త నిర్భయం :

గల్ఫ్ దేశాలలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో అక్కడ చిక్కుకున్న భారతీయుల, ముఖ్యంగా నిజామాబాద్ జిల్లాకు చెందిన పౌరుల సహాయార్థం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య తెలిపారు. గల్ఫ్ ప్రాంతాల్లో ఉన్న తమ కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకోవాలనుకునే వారికి సకాలంలో సమాచారం అందించేందుకు నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 24 గంటలు పనిచేసే ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.తెలంగాణ ప్రభుత్వం కూడా ప్రజల సౌకర్యార్థం న్యూఢిల్లీలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించింది. అక్కడి అధికారులతో సమన్వయం చేస్తూ నిజామాబాద్‌లో ఈ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చారు. గల్ఫ్ దేశాల్లో ఉన్న వారి భద్రత, స్థితిగతులపై సమాచారం పొందడానికి కుటుంబ సభ్యులు వెంటనే కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని సూచించారు.సంప్రదించవలసిన నంబర్లు: నిజామాబాద్ పోలీస్ కంట్రోల్ రూమ్: 8712659700సర్కిల్ ఇన్స్పెక్టర్: 8712659821 ప్రజలు అపోహలు నమ్మకుండా అధికారిక సమాచారం కోసం మాత్రమే ఈ నంబర్లను సంప్రదించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# పంచాయతీరాజ్ చట్టం గురించి శిక్షణ కార్యక్రమం



రేవల్లి మార్చి 2 (వార్త నిర్భయం )

రేవల్లి మండలం కేంద్రం నందు అన్ని గ్రామ పంచాయతీల వార్డు మెంబర్లకు నూతన పంచాయతీరాజ్ చట్టము గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం మండల అభివృద్ధి అధికారి మరియు మాస్టర్ ట్రీనర్లుగా వెంకటేష్, కృష్ణ, బాలరాజు, కాశన్న, చంద్రశేఖర్, వీరు వార్డు మెంబర్లకు పంచాయతీ నూతన పంచాయతీ రాజ్ చట్టం గురించి వివరించడం జరిగింది. గ్రామ అభివృద్ధిలో వార్డు మెంబర్లకి కీలక పాత్ర అని. నిధులు సక్రమంగా వాడుకుంటూ గ్రామని అభివృద్ధి బాటలో నడపాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమం లో ఎంపీడీవో అలీ కీర్తన తో పాటు అధికారులు పాల్గొని నూతన వార్డ్ మెంబర్లకి పంచాయతీరాజ్ చట్టం గురించి అన్ని విషయాలు తెలియజేశారు.

# పెద్ద రాజమూరు పాఠశాలలో ముందస్తుగా విద్యార్థులు హోళీ పండుగ వేడుకలు



దేవరకద్ర మార్చ్ 2 వార్త నిర్భయం : – దేవరకద్ర మండల పరిధిలోని ఎంపీయుపిఎస్ పెద్దరాజమూరు పాఠశాలలో ముందస్తుగా విద్యార్థులు హోళీ పండుగ వేడుకలు ఆనందోత్సవాల మధ్య ఉపాధ్యాయులు కే శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి రకరకాల సాంప్రదాయ రంగులతో హోళీ ఉత్సవాలలో ఒకరి మీద ఇంకొకరు రంగులను పూస్తూ, ఒకరి మీద ఒకరు చల్లుకొని సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులందరూ ఆటల, పాటలతో ఆనందంగా హోళీ రంగుల పండుగ వేడుకలు జరుపుకున్నారు. అనంతరం హోళీ పండుగా యొక్క ప్రాముఖ్యతను విలువలను గురించి ఉపాధ్యాయులు కే శంకర్ విద్యార్థులకు తెలియజేశారు, ఈ పండుగను ప్రేమ, ఐక్యత, సంతోషాల సంకేతంగా హోళీ పండుగను జరుపుకుంటారు. ఈ పండుగ రెండు రోజుల పండుగ మొదటి రోజు రాత్రి సమయంలో హోళికామా దహనం, రెండో రోజు రంగుల హోళీ జరుపుకుంటారు. ఈ పండుగను మనలో చిన్న, పెద్ద, కుల, మత బేధాలు లేకుండా అందరూ జరుపుకునే హోళీ రంగుల పండుగ.ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు కే శంకర్, కే వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్ అంజమ్మ , సంతోషమ్మ, స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతినెల చివరి వారంలో పౌర హక్కుల దినం నిర్వహించాలి.

**మండల స్థాయి అధికారులతో అవగాహన కల్పించాలి**

**ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం.**

**గంధం నాగరాజ్, మీసాల రామన్న.**



వనపర్తి ప్రతినిధి మార్చి 2 (వార్త నిర్భయం)

వనపర్తి జిల్లాలో 15 మండలాలలో ప్రతి నెల లాస్ట్ వారంలోని పౌర హక్కుల దినం నిర్వహించి, దళిత సంఘాలు ప్రజాసంఘాలకు ప్రతి మండలంలో సమాచారాన్ని ఇచ్చి అంటరానితనాన్ని రూపుమాపాలని, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్, గంధం నాగరాజ్, తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు, మీసాల రామన్న మాదిగ సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ సునీత రెడ్డి, డి.ఎస్.పి వెంకటేశ్వరరావు లు ప్రత్యేక చొరవ తీసుకొని, వనపర్తి జిల్లాల్లో ఉన్న సిఐ లు వనపర్తి సీఐ సుగంధ రత్నం, కొత్తకోట సిఐ. రాంబాబు, ఆత్మకూరు సీఐ శివ కుమార్, మండలలో స్థాయి ఎస్ఐలకు, ఎమ్మార్వోలకు, ఎంపీడీవోల ఆధ్వర్యంలో దళిత సంఘాల, ప్రజాసంఘాల నాయకులు అందరితో కలిసి పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి, ప్రతి గ్రామంలో కుల నిర్మూలన, అంటరానితనం, దేవాలయ ప్రవేశం, కుల నిర్మూలన కోసం దళిత కులాలతో కలిసి సహపంక్తి భోజనం చేయాలని, వివిధ శాఖలో ఉన్న జిల్లా ఆఫీసర్ లందరూ పాల్గొనాలని, కలెక్టర్ కు వినతిపత్రంలో ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకుడు చిట్యాల కర్ణాకర్, రాజ్ కుమార్, పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ పరిధిలోని ప్రతి రిపోర్ట్ ను ఆన్లైన్ లో నమోదు చేయాలి

**డి ఎల్ పి ఓ రామ్మోహన్**

దేవరకద్ర మార్చ్ 2 వార్త నిర్భయం : – గ్రామ పంచాయతీలో చేపట్టిన పనులను సంబంధించిన వివరాలు ఆన్లైన్ లో నమోదు చేయాలని డి.ఎల్.పి.ఓ రామ్మోహన్ సూచించారు. సోమవారం దేవరకద్ర ఎంపీడీవో కార్యాలయం లో పంచాయతీ కార్యదర్శుల తో సమావేశం నిర్వహించారు. గ్రామపంచాయతీ నిబంధనాలపై పలు సూచనలు చేశారు. గ్రామపంచాయతీలో చేపట్టిన పనుల ను రికార్డులలో నమోదు చేయాలని ఎప్పటికప్పుడు ఆన్లైన్ నమోదు చేయించాలన్నారు. ప్రతి నెల సమావేశం నిర్వహించాలని, ప్రతి రెండు నెలలకు ఒకసారి గ్రామసభలను నిర్వహించి గ్రామ సభలో సర్పంచులు తప్పనిసరిగా ఉండాలి, గ్రామసభలో చేపట్టబోయే పనులను తీర్మానం చేయాలన్నారు. ఆర్థిక వ్యవహారాలు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సూచించారు. ఇంటి టాక్స్ ఎప్పటికప్పుడు వసూలు చేసి డిపాజిట్ చేయాలని సూచించారు. పారిశుద్ధ పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహించవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎం పి ఓ వెంకట్ రాములు గ్రామపంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.


**ఈనెల 5న సర్పంచుల శిక్షణ**

**ప్రతి సర్పంచ్ విధిగా హాజరు కావాలి**

**దేవరకద్ర ఎంపీడీవో శ్రీనివాసరావు**

మన తెలంగాణ దేవరకద్ర : – మార్చ్ 5వ తేదీన సర్పంచుల ట్రైనింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దేవరకద్ర ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. ఈనెల 5వ తేదీన మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో దుర్గాబాయి దేశ్ముఖ కోణంలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తారు. మండలంలోని సర్పంచులు విధిగా 8:30 గంటల సమయానికి హాజరుకావాలి, మార్నింగ్ అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్, టి, ఏర్పాటు చేస్తారని తెలిపారు.




# మూడు అంగన్వాడి కేంద్రాలను పరిశీలించిన సర్పంచ్ శివకుమార్




చిన్న చింతకుంట మార్చి 2 ( వార్త నిర్భయం ); చిన్న చింతకుంట మండల పరిధిలోని ఫరీద్ పూర్ గ్రామానికి చెందిన మూడు అంగన్వాడీ కేంద్రాల్లో సర్పంచ్ తెలుగు శివ కుమార్ తనిఖీ చేయడం జరిగింది. చిన్నారుల బరువు,రికార్డుల పరిశీలన, గుడ్ల మరియు బాలామృతం పంపిణీ చేయడం జరిగింది. ఉప సర్పంచ్ నీరటి నరసింహా రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్ కు భారీగా నిధులు రూ.40 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం

**కాలనీవాసులకు ప్రొసీడింగ్స్ అందచేసిన మందుముల పరమేశ్వర్ రెడ్డి**



ఉప్పల్ మార్చి 2 (వార్త నిర్భయం)ఉప్పల్ డివిజన్ కు మరో సారి భారీగా నిధులను రాబట్టినట్టుగా ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి .పేర్కొన్నారు.జీహెచ్ఎంసీ లోనే ఉప్పల్ డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టుగా చెప్పారు.ఉప్పల్ డివిజన్ లోని శ్రీ శక్తి కాలనీలో సీసీ రోడ్డు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. శ్రీ శక్తి కాలనీ లో సీసీ రోడ్ల మరామ్మతులకు రూ.40 లక్షలనిధులు మంజూరు చేయించి కాలనీ అసోసియేషన్ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను పరమేశ్వర్ రెడ్డి కాలనీవాసులకు అంద చేశారు.కార్యక్రమంలో శ్రీశక్తి కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు సి శ్రీనివాసులు రెడ్డి ,వర్కింగ్ ప్రెసిడెంట్ : వరుణ్ కుమార్ ,వైస్ ప్రెసిడెంట్ : ఈ శంకరయ్య,ప్రధాన కార్యదర్శి:టి కమలాకర్, రాజు,వేంకట సుబ్బారావు, సిహెచ్ ప్రకాష్ రావు,మామిండ్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# దోమల లార్వా నివారణ పై ప్రత్యేక డ్రైవ్ కౌకుంట్ల సర్పంచ్ ఉల్లి నరేష్ కుమార్





దేవరకద్ర మార్చి 2 వార్త నిర్భయం : – దేవరకద్ర నియోజకవర్గంలోని కౌకుంట్ల మండల కేంద్రంలో గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని దోమల పెరుగుదలను అరికట్టేందుకు లార్వా నిర్మూలన కార్యక్రమాన్ని సోమవారం స్థానిక సర్పంచ్ ఉల్లి నరేష్ కుమార్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఉండే కాలువలు, చెత్త కుప్పలు, నీరు, నిల్వ ఉన్న ప్రదేశాల్లో శుభ్రపరిచే పనులు చేపట్టి, లార్విసైడ్ మందులు పిచికారీ చేయించి, దోమల పెరుగుదలను అరికట్టే చర్యలు తీసుకున్నారు. ఈ లార్వా నియంత్రణ ప్రత్యేక డ్రైవ్ వారం రోజులపాటు చేపట్టనున్నట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామ ప్రజలందరూ మీఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉంచుకోకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ ఉల్లి నరేష్ కుమార్ గ్రామ ప్రజలకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బుచ్చన్న, మాజీ ఎంపిటిసి ఆంజనేయులు, వార్డు మెంబర్లు రవీందర్ రెడ్డి, కురువ మంజుల నారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుమ్మల నరసింహారెడ్డి, కౌకుంట్ల టౌన్ మైనార్టీ అధ్యక్షుడు నజీర్, కాంగ్రెస్ నాయకులు భేరి నాగన్న, యువజన నాయకులు ప్రసాద్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయంలో ఉచిత అన్నప్రసాదం



దేవరకద్ర ఫిబ్రవరి 23 (వార్త నిర్భయం)

:-శ్రీశ్రీశ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవాలయంలో ఉచిత అన్న ప్రసాద కార్యక్రమం నారాయణపేట జిల్లా మరికల్ మండలం మరికల్ గ్రామస్తులైన లింగైక్య శ్రీ మాడ పతి లింగయ్య స్వామి, ధర్మపత్ని బసిలింగమ్మ కుమారులు ఎం నాగరాజుస్వామి, ధర్మపత్ని కల్పన, కుమార్తెలు శ్రీకృతి, శ్రీనిధి, శ్రీవిద్య వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం ఉచిత అన్నప్రసాద కార్యక్రమం చేపట్టారు. ఈ అన్నప్రసాద కార్యక్రమంలో భక్తులకు ఒక పూట ఆకలి తీర్చడం స్వామి వారి కృప భక్తుల అందరికీ కలగాలని అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. శ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ అన్నప్రసాద కార్యక్రమం చేపట్టిన కుటుంబ సభ్యులకు స్వామివారి ఆశీర్వాదం కలగాలని దేవస్థానం చైర్మన్ బిస్ నర్సింహారెడ్డి, కమిటీ సభ్యులు, అర్చకులు వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నాగరాజు, ఆలయ కమిటీ సభ్యులు, దేవాలయం ఈఓ కోమల్, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.